1

# సువార్త గ్రంథాలు

*ప్రారంభమునకు: యేసు జీవిత చరిత్ర తెలిపే నాలుగు సువార్తల సాహిత్యాన్ని జీవిత చరిత్ర అని పిలుస్తున్నారు. ఈ నాల్గింటిలోని సంఘటనలు, వాక్యాలు సమాంతరంగా ఉంటాయి. యేసు చెప్పిన ఉపమానాలను వ్యాఖ్యానించడం గురించి కూడా ఈ పాఠంలో కనబడుతుంది.*

## పరిచయం

నాలుగు సువార్తలు – మత్తయి, మార్కు, లూకా మరియు యోహాను సువార్తలు యేసు జీవితం గురించి చెప్తాయి. పాత నిబంధనలో చెప్పబడిన విషయాలన్నియు మెస్సీయా రాకకు కొనసాగింపుగా ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే పాత నిబంధన ఉద్దేశం “యేసు వస్తున్నాడు!” అని చెప్పవచ్చు. పాత నిబంధన ఎవరిని గురించి చెప్పిందో ఆయన్ను గురించి సువార్తలు చెప్తున్నాయి. “యేసు వచ్చియున్నాడు!” అని అవి చెప్తున్నాయి; మిగిలిన క్రొత్త నిబంధన భాగం – అపొస్తలుల కార్యములు, పత్రికలు మరియు ప్రకటన గ్రంథాలు – ఆయన రాక యొక్క ప్రాముఖ్యత గురించి, ఆయన రాకడ గురించి చెప్తున్నాయి, “యేసు మరలా వస్తాడు!” అని అవి చెప్తున్నాయి.

### “సువార్త” అంటే ఏమిటి?

“సువార్త” (*euangelion*) అను పదమునకు “శుభవార్త” అని అర్థము. ఈ అర్థంలో చూస్తే సూవార్త ఒక్కటే అది యేసు యొక్క చరిత్ర. ఈ నాలుగు సువార్తలు ఆ కథను విభిన్న కోణాలనుండి చెప్తున్నాయి. కాబట్టి ఈ నాలుగు సువార్తలను ఆదిమ భాషలో “మత్తయి వ్రాసిన సువార్త [ఇంకనూ మార్కు లేక లూకా లేక యోహాను]గా” చెప్తారు.

యేసు జీవితాన్ని గురించి దేవుడు ఎందుకు నాలుగు సువార్తలు వ్రాయించాడు? ఒక్కటే ఎందుకు కాదు? ఎవరికీ తెలియదు. పురాతన గ్రంథకర్తల ప్రకారం ఈ నాలుగు ఆవశ్యకం. మనం “నలుదిక్కులు” మరియు “భూమి నలుదిక్కులు” అని ఎలా సూచిస్తామో ఇదీ అంతే! ఇంకా చెప్పాలంటే, యేసు జీవితం, బోధనలు గురించి ఈ నాలుగు రుజువులు సంఘటనల సత్యతకు బలమైన ఆధారాన్ని క్రీస్తు పనిని గురించి మనకు స్థిరప్రోత్సాహాన్ని యిస్తున్నాయి. ఒక కోణం నుండి ఆయన్ను చూసేకంటే నాలుగు కోణాలనుండి ఆయన్ను చూడడం బాగుంటుంది. మనం ఒక్క సువార్తనే ఎన్నుకుంటే ఆయన విషయంలో మనం అవగాహన రహితులుగా ఉంటాము.

### సువార్తలు ఏ రకమైన సాహిత్యరకానికి చెందియున్నాయి?

వాటిని జీవిత చరిత్రగా మనం పిలువవచ్చు. కానీ అవి మిగతా జీవిత చరిత్రల వంటివి కావు. ఒక తేడా ఏమంటే, అవి యేసుని బాల్యం, యవ్వనం గురించిన వివరాలను

అంతగా ఇవ్వవు. ఆయన బహిరంగ సువార్త పరిచర్య గురించి అనగా ఆయన ముప్పై ఏళ్ళ వయస్సునుండి మాత్రమే అవి సమాచారం అందిస్తున్నాయి. అది కూడ ఎంపిక చేయబడినవి మాత్రమే. యేసు జీవించిన పన్నెండు వేల దినాలలో అవి కేవలం యాభైదినాల గురించి మాత్రమే వివరాలిస్తున్నాయి. అలాగే అవి యేసు యొక్క ఆఖరి వారం గురించి మంచి సమాచారమిస్తున్నాయి.[1] వాటి సాహిత్య విభిన్నతను బట్టి పండితులు సువార్తలను ఒక ప్రత్యేక సాహిత్య రకమున ఉంచారు.

**సువార్తలకు చరిత్రతో గల సంబంధం ఏమిటి?**

సువార్త గ్రంథకర్తలు చరిత్రను వ్రాయడానికి ఉద్దేశించారా? వారు అనాసక్తికర కథను వ్రాయడానికి వారు ఉద్దేశించలేదు. (కేవలం చరిత్రనే లక్ష్యంగా చేసుకున్న చరిత్రకారుడు ఉన్నాడా అన్న సందేహం కలుగుతుంది.) అలాగొక సువార్త రచయితలు ఒక విధంగా *వేదాంతములను* వ్రాయనుద్దేశించారు. వారు వ్రాసినది మహిపర సందేశం. మనుష్యులకు రక్షణను ఇయ్యడానికి యేసు క్రీస్తు ద్వారా దేవుడు ఏం చేశాడన్న సందేశాన్ని వారు వ్రాశారు. సువార్తలు ఒక రకంగా, ప్రసంగాలు.

మత్తయి, మార్కు, లూకా, యోహానులు వ్రాసినది చరిత్రపరంగా సత్యములు. దేవుడు చరిత్రలో పనిచేశాడన్నది వారి విషయం. చరిత్రలో ఒక సందర్భంలో, ఒక ప్రదేశానికి దేవుడు తన కుమారుడైన యేసు క్రీస్తును పంపించాడు. ఆ కుమారుడై యేసుక్రీస్తు శరీరధారియై, ఈ లోకంలో నడిచి యెరూషలేము వెలుపల సిలువలో మామూలుగా చనిపోయి, మరణాన్ని గెలిచి లేచి అనగా సత్యముగా సమాధిని గెలిచి పునరుత్థానుడయ్యాడు. క్రైస్తవ్యానికి, లోకంలోని ఇతర మతాలకు ఉన్న భేదం క్రైస్తవ్యం యొక్క చరిత్రలోనే కనబడుతుంది. సువార్తలో చెప్పబడిన క్రీస్తును గురించిన చరిత్రపర సత్యాలను క్రైస్తవులు విశ్వసిస్తారు.

**సువార్తలోని విషయ భేదములను మనం ఎలా వివరించవచ్చు?**

కొన్నిసార్లు విభిన్న సువార్తలలో కొన్ని భిన్నత్వ విషయాలు కనబడుతున్నట్టు కనిపిస్తాయి.[2] వాటి గురించి ఏం చెప్పబడింది?

వీటిని కొంచెం గమనించాలి. సువార్తలు అన్ని ఒకే కథను చెప్తున్నాయి. (1) యేసు పరిచర్యకు ముందు బాప్తిస్మమిచ్చు యోహాను సిద్ధపరిచాడు. (2) యేసు తన పరిచర్యలో బోధనతో పాటు అద్భుతాలు కూడా చేశాడు. (3) అతని పరిచర్య అంతములో యెరూషలేములో ఒక వారం గడిపాడు. చివరిలో యూదుల బలవంతం చేత పొంతిపిలాతు ఆజ్ఞ చేత సిలువ వేయబడ్డాడు. (4) ఆయన పునరుత్థానుడై తన్నుతాను అపొస్తలులకు, ఇతరులకు కనపర్చుకున్నాడు.

ఇంత పెద్ద కథను వివరించడంలో కొన్ని భేదములను మనం వివరించవచ్చు.[3] సాధారణంగా విషయ భేదముల విషయంలో గుర్తుంచుకోదగిన విషయమేమంటే, *రెండు విషయాలు ఎప్పుడు భేదముగా ఉంటాయంటే, అవి రెండూ సత్య దూరమైనప్పుడు మాత్రమే.* అలాగే సువార్తల విషయంలో కనబడే విషయ భేదములను గమనించునప్పుడు విషయాలను గుర్తుంచుకోవాలి.

(1) సువార్త రచయితలు విభిన్న లక్ష్యాలతో వాటిని వ్రాశారు. వారి యొక్క విభిన్న

ఉద్దేశాలనుబట్టి భేదములు కలిగి ఉంటాయి.

(2) సువార్త రచయితలు విభిన్న నిర్మాణ సూత్రాలను పాటించారు. ఒక సువార్త కాలక్రమాన్ని అనుసరిస్తుండగా, మరొకటి అంశముల ప్రకారం నిర్మించబడింది.

(3) యేసు తన శ్రోతల అవసరాలు, వారి సందర్భాన్ని బట్టి, విభిన్న అంశాలను, విషయాలను బోధించారు. అలాగే విభిన్న సందర్భాలలో అదే పాఠాన్ని బోధించేవారు.

## "సారుప్యతా (సినాప్టిక్) సమస్య" అంటే ఏమిటి?

*సమస్యను నిర్వచించడం.* సువార్తలు ఒక దానితోనొకటి విభేదించడం అన్న సమస్యను పండితులు "సారుప్యతా (సినాప్టిక్) సమస్య" అని పిలిచారు. మూడు సువార్తలు, మత్తయి, మార్కు మరియు లూకాలు సారూప్యంగా ఉంటాయి; అవి "సారుప్య సువార్తలు" లేదా "సారూప్యతలు." అవి ఒకే విధంగా ఉంటాయి. అంటే, అవి యేసుని గురించి ఒకే కోణ ంనుండి చూపిస్తున్నాయి. మరొక సువార్త, యోహాను సువార్త వీటికి భిన్నంగా ఉంటుంది.

మూడు సువార్తలు ఒకరకంగా ఉండి, ఒకటి భిన్నంగా ఉండడం సారూప్యత సమస్య కాదు. కానీ, ఆ సారూప్య సువార్తలోని సారూప్య స్థాయి ఆశ్చర్యకరంగా ఉంటుంది. ఇంకా చెప్పాలంటే వాటిలోని కథలు, అందులోని పదాలు కొంత వివరించబడాలి.[4] ఇదే విషయమై Everett F. Harrison ఒక పట్టికను ఇచ్చాడు, "ఇది సందర్భాలలోని విషయాలను వివరించేందుకు, సువార్తల సంగ్రహాన్ని శాతం ఆధారంగా Westcott పట్టికను ఇచ్చాడు":

| | విశేషమైనవి (దీనియందే ఉన్నవి) | మిగతావాటిలోనూ ఉన్నవి[5] |
|---|---|---|
| మార్కు | 7 | 93 |
| మత్తయి | 42 | 58 |
| లూకా | 59 | 41 |
| యోహాను | 92 | 8[6] |

వాటిలోని సారూప్యతల వలన పండితులు వీటిని వివరించాల్సి వచ్చింది.

*సాధ్యమైన పరిష్కారాలు.* సారూప్య సువార్తలలోని సారూప్యతలను మనం ఎలా చూడగలము? నాలుగు వివరణలను చూడండి. (1) సారూప్య సంఘటనలన్నీ నిజమైనవే. ఒకరి పని ఒకరికి తెలియకుండగానే, సువార్త రచయితలు అదే విషయాలను దైవావేశం వలన వ్రాశారు. (2) సారూప్య సువార్తలలోని పదజాలం ఒకే వాడుకను చెప్పడం ద్వారా ఇయ్య బడింది. (3) వీటన్నిటికి మూలము ఒకటే అయినా, అవన్ని ఒకటి కాదు. (4) సువార్త రచయితలు ఒకరి విషయాన్ని మరొకరు వ్రాశారు.[7]

నాల్గవ దానికి మూలం రెండు వనరుల సిద్ధాంతం – అది మార్కు మరియు క్యూ (జర్మన్ *క్వేల్లే,* అనగా "వనరుల" లేదా "మూలం") ఈ రెండు సువార్తల సారూప్యతకు మూలం. దీని ప్రకారం మత్తయి, లూకాలు మార్కు మరియు క్యూలను ఉపయోగించి తమ సువార్తలను వ్రాసారు (అందులో యేసుని ఉపదేశాలు ఉన్నాయి). ఇక్కడ మత్తయి, మార్కు, లూకా సువార్తలలో సారూప్యంగా ఉన్న సమాచారం మార్కునుండి వచ్చింది; అలాగే మత్తయి, లూకాల్లో ఉండి మార్కులో లేని సమాచారం క్యూ నుండి సేకరించబడినది.

*క్రైస్తవుని స్పందన.* సువార్తల సారూప్యత సమస్యకు సంబంధించి అడుగబడే ప్రశ్నలకు

విశ్వాసి ఎలా స్పందించాలి?

మొదటిగా, *సారూప్యత సమస్య అనేది అసలు సమస్యే కాదన్న విషయాన్ని గ్రహించాలి.* ఇది మన విశ్వాసాన్ని కుదిపివేసేంత సమస్య కాదు. మూడు సువార్తలలోని సారూప్యం యోహాను సువార్త విభిన్నంగా ఉండడం అనేది వాటి దైవాదేశాన్ని కొట్టివేస్తుందని చెప్పడం లేదు. రచయితలు తమ సమాచారం నిమిత్తం మూడు వస్తువులుగా తీసుకున్న సమాచారం ప్రేరేపితమైనా, కాకపోయినా వారు వాటినుండి సమాచారం సంగ్రహించి వ్రాయునప్పుడు దేవుడు వారి రచనలను ప్రేరేపించాడు.[8]

అంతేగాకుండా ఈ సమస్యకు పరిష్కారం ఆలోచించకుండానే మనం సువార్తలను ఫలభరితంగా బోధించవచ్చు. సారూప్య సమస్య విషయంలో దాన్ని పరిష్కరించే ఏ సిద్ధాంతానికి మనం కట్టుబడియుండనవసరం లేదు. మనం చేయవలసిందల్లా ప్రతి సువార్తను చదివి అర్థం చేసుకోవడం, అప్పుడు దేవుడు మనయెడల ఉద్దేశించిన దానిని మనం నేర్చుకోగలము.

## సువార్తల ఉద్దేశం ఏమిటి?

సువార్తలు ఎందుకు వ్రాయబడ్డాయి? ప్రతి సువార్తకు స్వంత లక్ష్యాలు ఉన్నను, ప్రతి దానికి కొన్ని ఉద్దేశాలున్నాయి. అవి ఈ కారణాలు, ఉద్దేశాలననుసరించి వ్రాయబడి యుండవచ్చు:

(1) యేసుని గూర్చిన అపొస్తలుల, సువార్తికుల బోధనలను శాశ్వతంగా భద్రపరిచేందుకు.

(2) సంఘానికి ఒక మార్గదర్శకాన్ని ఉంచడం కోసం, క్రీస్తు యొక్క శిష్యులకు ఒక క్రీస్తుని బోధనల జీవితం గురించిన ఒక ఆధార రచన అవసరం. తద్వారా ఎలా ఉండాలి, ఏం నమ్మాలి అన్న విషయాలే గాకుండా వారు అంగీకరించిన సత్యమును బట్టే వారికి నిశ్చయత కూడ ఉంటుంది.

(3) సంఘంలోను, సంఘం వెలువల ఉన్న అబద్ధ బోధనల నుండి విశ్వాసులను రక్షించేందుకు.

(4) సువార్తకు లోబడని వారికి సువార్తను అందించు నిమిత్తం.

## సువార్తలను అధ్యయనం చేయుచుండగా సువార్తలను గురించి మనం ఏం తెలుసుకోవాలి?

ప్రతి సువార్తను అధ్యయనం చేసేముందు దాని రచయిత, తేదీ, ఉద్దేశం, ముఖ్య అంశం గురించి మనం తెలుసుకోవాలి. ప్రతి సువార్తను గురించిన క్లుప్త పరిచయం ఇక్కడ ఇయ్యబడింది.[9]

*మత్తయి* సువార్త మత్తయిచేత వ్రాయబడింది. ఇతడు అపొస్తలులలో ఒకడు, సుంకరి. ఇది క్రీ.శ. 60లో వ్రాయబడింది. ఈ సువార్త యేసును వాగ్ధత్త మెస్సీయాగా, మెస్సీయాను రాజ్యపు రాజుగా చూపిస్తుంది. ఇది యూదులకు అలాగే వారి మధ్యలో నివసిస్తున్న క్రైస్తవులకు రాజ్యం, యేసుని బోధనలను తెలియజేస్తూ వ్రాయబడింది. ఇది అంశ ప్రకారముగా (కాలమాన ప్రకారముగా గాక) కూర్చబడి క్రైస్తవులు ఎలా జీవించాలో తెలియజేస్తుంది. నీతిమంతులై యుండుటకు ఇది పిలుస్తుంది (మత్తయి 5:20).

సువార్తలలో చిన్నదైన *మార్కు* సువార్త క్రీ.శ. 57 మరియు 60 మధ్యలో రోమానుండి

జాన్ మార్కు చేత వ్రాయబడింది. ఇతడు శిష్యుడైయుండి పౌలు బర్నబాలతో మొదటి సువార్త ప్రయాణంలో పాల్గొన్నవాడు. పారంపర్యాచారము ప్రకారం, మార్కు పేతురు సువార్తను, అనగా పేతురు సందేశాన్ని సంగ్రహించాడు. మార్కు సువార్త కార్యసాధక సువార్త. అంటే, యేసు యొక్క బోధనలకంటే, యేసుని కార్యముల గురించి ప్రత్యేకించి ఆయన అద్భుత సూచక క్రియల గురించి వ్రాశాడు. ఇది అన్యుల నిమిత్తం ప్రత్యేకించి రోమీయులకు వ్రాయబడింది. ఇందులో యేసును శక్తివంతమైన దేవుని కుమారుడిగా చూపిస్తూ ఆయన శిష్యులు యేసును వెంబడించాలంటే తమ్మును తాము తగ్గించుకోవాలని వ్రాశాడు.

*లూకా* సువార్త క్రైస్తవ్య ప్రారంభములను తెలియజేసే పుస్తకాలలో మొదటిది (మరోటి అపొస్తలుల కార్యములు.) ఇది అన్యుడైన లూకా అను వైద్యునిచే వ్రాయబడింది. ఇతడు పౌలుతో కూడ సువార్త ప్రయాణంలో పాల్గొన్నవాడు (అపొస్తలుల కార్యములు చూడండి). ఇది థెయోఫిలకు వ్రాయబడింది. ఇందులో యేసు జననాన్ని చరిత్ర ప్రకారంగా చూపించాడు. ఇది సువార్తలలో అక్షరార్థమైనది. ఇది అన్యుల నిమిత్తం క్రీ.శ. 62లో రోమునుండి వ్రాయ బడింది. ఈ సువార్త యేసు అబ్రాహాము నుండే గాకుండా ఆదామునుండి వచ్చినవాడు అని చెప్తుంది. బీదలను యేసు ఆదుకోవడం, రక్షణనందించడం, ప్రత్యేకించి యేసు యూదులకు మాత్రమేగాక మనుష్యులందరికీ రక్షకుడని చూపించడం జరిగింది.

*యోహాను* సువార్త ఒక విభిన్న సువార్త. ఇది యేసుని జీవనం, బాల్యం కంటే, లోకం పుట్టకముందే ఆయన ఉనికి గురించి చెప్తుంది. ఇది యేసుని ప్రియ శిష్యుడైన యోహానుచేత క్రీ.పూ. 85-95లో ఎఫెసునుండి వ్రాయబడింది. ఇందులో ఉపమానములేవీ కనిపించవు గానీ కొన్ని అద్భుత కార్యములు మాత్రం "సూచక క్రియలుగా" చెప్పబడ్డాయి. యోహాను కథనం యేసుని దైవత్వమును అనేక విధాలుగా చూపిస్తుంది (7 మార్లు "నేను" అను వాక్యములు) సువార్త యొక్క ఉద్దేశం 20:30, 31లో చెప్పబడింది:

> "మరియు అనేకమైన ఇతర సూచక క్రియలను యేసు తన శిష్యులయెదుట చేసెను; అవి ఈ గ్రంథమందు వ్రాయబడియుండలేదు గాని, యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇది వ్రాయబడెను."

## సువార్తలను వ్యాఖ్యానించడం

సువార్తలలోని వాక్యభాగాన్ని మనం ఎలా వ్యాఖ్యానించగలం?

1. *ఇతర సాహిత్య రకాల వాక్యంవలెనే సువార్తలలోని వాక్య భాగాన్ని దాని సందర్భపు వెలుగులో మనం వ్యాఖ్యానించాలి.* సువార్తలకు వాటి వాక్య సందర్భములో ఈ విషయా లుంటాయి:

*వాక్యభాగపు సమాంతర వాక్యాలతో సంబంధం.* సువార్తలలోని ఏదైన వాక్యభాగాన్ని వ్యాఖ్యానించాలంటే ఆ వాక్యభాగపు సమాంతర వాక్యం ఇతర సువార్తలలో ఎలా ఉందో చూడాలి. ఒకసారి ఒక సువార్తను మాత్రమే బోధించడం అన్నివిధాలుగా మంచిది. అయితే ఒక వాక్యభాగాన్ని చెపుతున్నప్పుడు, దాని సమాంతర వాక్యభాగం ఏం చెప్తుందో కూడ చూడడం మంచిది. ఇతర వాక్యభాగాలను చూడడం ద్వారా సువార్తల మధ్య సంబంధమును గురించి (సారూప్య సమస్య) మనం ఏ ముక్తాయింపునకు రాకూడదు.

*సువార్త యొక్క ఉద్దేశముతో సంబంధం.* సువార్తలోని ఏదయినా వాక్యభాగాన్ని

వ్యాఖ్యానించునప్పుడు సువార్త యొక్క స్థూల ఉద్దేశపు వెలుగులో దాన్ని వ్యాఖ్యానించాలి. ప్రతి సువార్తకు ప్రత్యేక ఉద్దేశం, లక్ష్యం ఉన్నాయి. మనం వ్యాఖ్యానిస్తున్న వాక్యభాగం సువార్త ఉద్దేశమునకు ఏవిధంగా సంబోధించియుందో మనం చూడాలి. యేసు చేసిన కార్యములను కేవలం ఆసక్తి వలననే గ్రంథకర్తలు గ్రంథస్థం చేయలేదన్న విషయాన్ని మనం గుర్తించుకోవాలి. అలాగే వారు కేవలం చరిత్రను వ్రాయలేదు. యేసుని గురించి వ్రాయడం ద్వారా వారు బోధచేస్తున్నారు. కాబట్టి, సువార్తలలోని ప్రతి వాక్య భాగం గురించి "ఇది ఎందుకు చేర్చబడ ింది? దీని ఉద్దేశం ఏమిటి?" అని మనం చూడాలి.

2. *అంతేగాకుండా సువార్తలలోని వాఖ్యాభాగాన్ని వ్యాక్యానించునప్పుడు దాన్ని దానిచారిత్రక సందర్భం యొక్క వెలుగులో వ్యాఖ్యానించాలి.* చారిత్రక సందర్భములో యేసు జీవించిన కాలపు చరిత్ర ఉంటుంది. సువార్తలు అర్థంచేసుకోవాలంటే, ఇటువంటి చరిత్రపర ప్రశ్నలకు జవాబునియ్యాలి: "మొదటి శతాబ్దంలో యూదా మతం ఎలా ఉండేది?"; "సద్దూకయ్యులు, పరిసయ్యులు అంటే ఎవరు?"; 'మొదటి శతాబ్దపు పాలస్తీనా భౌగోళిక పరిస్థితులను గురించి మనకు ఏం తెలుయును?"; "మొదటి శతాబ్దంలో రోమా ప్రపంచం ఎలా ఉండేది?"; "రోమా అధిపతియైన పొంతుపిలాతు వంటి వారి పాత్ర ఎలా ఉండేది?"

ఒక వాక్యభాగం యొక్క చారిత్రిక సందర్భాన్ని చూడడం అంటే, అందులో యేసు జీవితపు సంఘటనల, స్థలాల క్రమమును పరిశీలించడం కూడా ఉంటుంది. యేసు పరిచర్యలో అది ముందు జరిగిందా లేక తరువాత జరిగిందా, లేదా ఆ సంఘటనకు ముందు, తరువాత ఏమి జరిగాయి, సంఘటన ప్రాముఖ్యత వంటి విషయాలను చూడడం ద్వారా సంఘటనను అర్థంచేసుకోగలము.

3. *సువార్తలో మనం తీసుకునే వాక్యభాగం గ్రంథ నిర్మాణం, కూర్పు వంటివాటితో ఎలాంటి సంబంధం కలిగియుందో చూడడం కూడా ప్రాముఖ్యం.* ప్రతి సువార్త కూడా ఏదో విధంగా నిర్మితమైయుంది. మనం ఎన్నుకున్న వాక్యభాగం సువార్త యొక్క నిర్మాణంలో ఏవిధంగా ఇమిడియుందో చూడడం ద్వారా గ్రంథకర్త ఆ వాక్యం ద్వారా ఏం బోధించదలిచాడో చూడగలం.

4. *సువార్తలను వ్యాఖ్యానించునప్పుడు ఆ సందర్భంలోనున్న రెండు రకాల శ్రోతలను గురించి చూడాలి.* ఇందులో ఒకరు ఆదిమ శ్రోతలు అంటే, యేసు చెప్పినప్పుడు లేదా మనం పరిశోధిస్తున్న సంఘటనలో[10] యేసు చేసిన కార్యమునకు అక్కడ ఉన్న సాక్షులు. రెండవ వారు, రచయిత ఎవరిని ఉద్దేశించి వ్రాస్తున్నారో, వారు![11]

ఒక నిర్దిష్ట సందర్భంలో యేసు ఎందుకని ఆ విధంగా చేశారు అని మనం ప్రశ్నించాలి. తరువాత (1) ఎందుకు సువార్త రచయిత ఆ సంఘటనను గ్రంథస్థం చేశారు (యేసు చేసిన అన్ని కార్యములు పేర్కొనబడలేదు) అని మరియు (2) ప్రత్యేకించి అదే ఎందుకు పేర్కొనబడింది అని మనం చూడాలి. మనం వ్యాఖ్యానిస్తున్న సంఘటన ద్వారా తన గ్రంథం చదువుతున్న వారికి రచయిత ఏదో బోధింపదలిచాడు? మనం వ్యాఖ్యానిస్తున్న ప్రశ్న, సమాధానం ఏమంటే, "ఈ సంఘటన లేదా బోధనా ద్వారా రచయిత ఉద్దేశించినది ఏమిటి?"

ఒక సందర్భంలో యేసు మంచి సమరయుని ఉపమానం చెప్పారు. లూకా ఆ ఉపమానాన్ని తన గ్రంథంలో చేర్చాడు. మిగతా గ్రంథకర్తలెవ్వరూ చేయని ఈ పనిని లూకా ఒక్క నిర్దిష్ట శ్రోతలకు నిర్దిష్ట కాలంలో నిర్దిష్ట ఉద్దేశంతో వ్రాశాడు. ఈ ఉపమానాన్ని

వ్యాఖ్యానించునప్పుడు ఏ సందర్భంలో ప్రభువు దీన్ని చెప్పారని, ఏ కారణంతో లూకా దీన్ని గ్రంథస్థం చేశాడో చూడాలి.

5. *ఈనాటి క్రైస్తవులకు సువార్తలోని విషయాలు అన్వయించబడతాయా లేదా ఏవిధంగా అన్వయించబడతాయో చూడాలి.* యేసు మోషే ధర్మశాస్త్రానికి లోబడి దాన్ని అనుసరించి జీవించాడు. (ఒకవేళ ఆయన ధర్మశాస్త్రాన్ని గైకొనకపోతే, ఆయన పాప రహితుడై యుండేవాడు కాడు.) ఈ కారణంచేత యేసు బోధించినది మనకు అన్వయింపబడదని మనం చెప్పవచ్చు.[12] అయితే ఇటువంటి అభిప్రాయం తప్పు. యేసు ప్రభువు మాట్లాడిన మాటలు ఏ సందర్భమో మనం చూడాలి.[13] అలాగే ఆయన బోధనలు తన శిష్యులు, సంఘాన్ని నడిపించేవి అని మనం నమ్మాలి. నిజానికి ధర్మశాస్త్రం అమలులోనున్న కాలంలో యేసు ప్రభువు జీవించినా, సువార్తలు వ్రాయబడు సమయానికి ధర్మశాస్త్రం తీసివేయబడింది. అవి సంఘం నిమిత్తం వ్రాయబడ్డాయి.

యేసు యొక్క బోధనలు ఈనాడు మనకు అన్వయించబడతాయి. మిగతా వాటిని విడిచిపెట్టుటకు మనం యేసు బోధనలను విస్మరించకూడదన్నది ప్రాముఖ్య విషయం. ఉదాహరణకు యేసు చెప్పిన విషయాలలో నమ్మమని, మారుమనస్సు పొందమని, చెప్పినవాటిని అంగీకరించి అదే సమయంలో శిష్యులగుటకు అవశ్యకమైన వాటిని మనం తక్కువ చేయకూడదు.

మనం ఆయన బోధనలే గాకుండా, ఆయన ప్రవర్తన కూడ చూడాలి. సాధారణంగా బైబిలు వ్యక్తులను మనకు మాదిరిగా తీసుకోవాలి. యేసు ఈ నియమానికి అతీతుడు. క్రైస్తవులు యేసును అనుసరించాలి (1 పేతురు 2:21; 1 కొరింథీయులకు 11:1) కాబట్టి సువార్తలలో యేసు యొక్క క్రియను మనం చూసిన తరువాత, “ఈ సంఘటనలో యేసు యొక్క ప్రవర్తన తన శిష్యులకు మాదిరిగా ఉందా, ఉంటే ఏవిధంగా?” అని మనం ప్రశ్నించాలి.

---

## ఒక ప్రత్యేక సాహిత్య శైలి: ఉపమానములు

యేసుని బోధలలో ఉపమానములు ప్రముఖ్య పాత్రలోనున్నాయి కాబట్టి మరియు అవి అపార్థం చేయబడుతుంటాయి. కాబట్టి సువార్తలలో కనబడే ఉపమానములను వ్యాఖ్యానించడం గురించి సమాచారం యిస్తున్నాము.

### ఒక నిర్వచనం

*ఉపమానం అంటే ఏమిటి?* వాటిని అనేక విధాలుగా నిర్వచించవచ్చు. అయితే సాధారణంగా ఉపమానమంటే “పరలోకపు అర్థం కలిగిన ఈ లోకపు కథ” అని చెప్తారు. దీనికిగల గ్రీకు పదం *parabole*. దీనిని ఒక పోలికగా చెప్తుంది.

ప్రభువు ఎందుకని ఉపమానములనుపయోగించారు? సత్యములను స్పష్టం చేసే వివరణగా దీన్ని చెప్పవచ్చు. అయితే ఇవి సత్యమును బయలుపరచడం మాత్రమేగాకుండా, దానిని మరుగు చేస్తాయని మత్తయి 13:10–16 చెప్తుంది. కాబట్టి ఉపమానమంటే నేర్చుకొనుటకు సిద్ధంగానున్నవారి హృదయాలకు పోలిక ద్వారా సత్యమును చెప్పే ఒక కథ[14] అని చెప్పవచ్చు.

*ఉపమానమంటే ఏది కాదు.* ఉపమానమనేది దృష్టాంతముకాదు. (కథలోని ప్రతి

దానికి అర్థము ఉంటుంది[15]) కొంతమంది యేసుని ఉపమానములను దృష్టాంతములుగా చెప్పినప్పటికి అది సంఘంలోనే కనబడుతున్నా ఉపమానం దృష్టాంతం కాదు. దృష్టాంత వ్యాఖ్యానమును చూపిస్తూ Fee మరియు Stuart మంచి సమరయుని ఉపమానం గురించి Augustine's యిచ్చిన వ్యాఖ్యానమును ఉదహరించారు (లూకా 10:30–37లోనిది).

*ఒక మనుష్యుడు యెరూషలేమునుండి యెరికోపట్టణమునకు దిగి వెళ్లుచుండెను* = ఆదాము

*యెరూషలేము* = ఆదాము పడిపోయిన సమాధానకర పరలోక పట్టణం

*యెరికో* = చంద్రుడు. ఆదాము మరణమును సూచిస్తుంది

*దొంగలు* = సాతానుడు, అతని దూతలు

*అతని బట్టలు దోచుకుని* = అతని అమర్త్యతను

*కొట్టి* = పాపంచేయునట్లు చేసి

*కొరప్రాణముతో విడిచిపోయిరి* = మనుష్యునిగా జీవిస్తూ, ఆత్మీయంగా చనిపోయాడు కాబట్టి కొరప్రాణంతోనున్నాడు.

*యాజకుడు, లేవీయుడు* = పాత నిబంధన యొక్క యాజకత్వం (మరియు పరిచర్య)

*సమరయుడు* = అనగా కాపరి, అది క్రీస్తే

*గాయములు కట్టబడి* = పాపమును బంధించి

*నూనె* = నిరీక్షణ విషయమై ఆదరణ

*ద్రాక్షారసము* = ఏక మనస్సుతో పనిచేయుటకు ప్రోత్సాహం

*గాడిద ("గూర జంతు")* = క్రీస్తు శరీరము

*సత్రము* = సంఘం

*మరునాడు* = పునరుత్థానం తరువాత

*రెండు దేనారములు* = ఈ లోకం మరియు రాబోవు లోకమును గురించిన వాగ్దానం

*పూటకూళ్లవాడు* = పౌలు[16]

ఉపమానమనేది దృష్టాంతం కాదు కాబట్టి, ఉపమానంలోని ప్రతి విషయం ప్రాముఖ్యమైనదని, దానిలోని ప్రతి పదమునకు ప్రత్యేక అర్థముందని మనం అనుకోకూడదు.[17]

## ఉపమానములను వ్యాఖ్యానించడం

*యేసు ప్రభువు కాలంనాటి ఆచారాలు, సాంస్కృతిక వెలుగులో ఉపమానాలను వ్యాఖ్యానించాలి గాని మన కాలానుగుణంగా కాదు.* ఆధునిక వ్యవసాయ పద్ధతులననుసరించే వ్యవసాయకులు కష్టపడి విత్తనాలను విత్తరు (మత్తయి 13:4), అలాగే ఇప్పటి శత్రువులు ఆ పొలాలలో కష్టపడి గురుగులను విత్తరు (మత్తయి 13:24, 25). యేసు కాలం నాటి యూదుల మనోభావాలను, విలువలను అర్థం చేసుకోలేకపోతే, ఉపమానాలు సరిగా అర్థంకావు. ఉదాహరణకు, యూదులు సుంకరులను (లూకా 15:1, 2; "publicans"; KJV) సమరయులను ద్వేషించిన విధం (లూకా 10:33) తెలుసుకోకపోతే అవి గ్రహింపు కావు.

ఉపమానములను మొదటి శతాబ్దపు పాలస్తీనా సందర్భంలో అర్థంచేసుకోవడానికి

ప్రయత్నించునప్పుడు, వాటిలో కొంత అతిశయోక్తి కూడా ఉందని మనం చూస్తాము. మత్తయి 18:23-35లో పదివేల తలాంతులు అచ్చియున్న ఒక దాసుని ఉపమానాన్ని యేసు చెప్పారు. ఈ మొత్తం చాలా పెద్దమొత్తం. విత్తువాని ఉపమానంలో, మంచినేలను పడిన విత్తనం నూరంతలుగా ఫలించునని యేసు చెప్పారు (మత్తయి 13:8). ఈ విషయం అప్పటివారికి ఆశ్చర్యమే! యిలా చెప్పిన ప్రతి సందర్భములోనూ, యేసు ఒక విషయాన్ని నొక్కి చెప్పారు: (1) మన పాపంవలన మనం దేవునికి ఎంత అచ్చియున్నామంటే, దాన్ని మనం ఎన్నటికీ తీర్చలేము, ఆయన కృపకే మనం వేడుకోవాలి. (2) మంచి హృదయంతో ప్రజలు వాక్యం వింటే, ఎవరూ ఊహించనంతగా వారు ఫలభరితం అవుతారు.

*గుర్తుంచుకోదగిన విషయమేమంటే, ఉపమానం ఎప్పుడూ ఒకే విషయాన్ని బోధిస్తుంది, కాబట్టి వ్యాఖ్యానకర్త ఆ అర్థాన్ని గ్రహించాలి.* ఇందులో కొన్ని మినహాయింపులున్నాయి. విత్తువాని ఉపమానంలో (మత్తయి 13:3-9, 18-23; ఉపమానాన్ని చూడండి) వాక్యం విత్తబడడం (సువార్త ప్రకటనలో) అనేది గ్రహించువారినిబట్టి యుంటుందని మనం చూస్తాము. అయితే గ్రహించువారు లేకపోయినా, మనం విత్తుతునేయుండాలని ఇది చెప్తుంది. తప్పిపోయిన కుమారుని (లూకా 15:11-32) ఉపమానాన్ని "పెద్ద కుమారుని ఉపమానం" అని కూడ పిలుస్తారు: దేవుడు పాపులను ప్రేమిస్తున్నాడని, పెద్ద కుమారుడు, పరిసయ్యులకు భిన్నంగా మనం కూడా ప్రేమించాలని ఇది బోధిస్తుంది. అంతేగాకుండా, పాపులకు ఇది నిరీక్షణా సందేశాన్నిస్తుంది (లూకా 16:19-31) లోని ధనవంతుడు, బీద లాజరు ఉపమానంలో, ఈ లోకంలో సుఖాన్ని అనుభవించినవారు పరలోకంలో శ్రమను అనుభవిస్తారని. కాబట్టి మన విలువలను మనం సరిచూచుకోవాలని కోరబడుతుంది. ధర్మశాస్త్రం, ప్రవక్తలు యేసును గురించి బోధించారని దాన్ని నమ్మని వారికి క్షమాపణ లేకుండ వదలివేశారని ఉపమానం యొక్క రెండవ భాగం చెప్తుంది (16:27-31).

*నియమాన్ని అన్వయించడం.* ఒక ఉపమానంలోని పాఠాన్ని వ్యాఖ్యానకర్తలుగా మనం ఎలా గుర్తించగలం? వాక్య భాగం మనకు సహాయం చేస్తుంది.

1. *వాక్య సందర్భం.* ఉపమానం ముందు ఏం చెప్పబడింది? లూకా 10:25-29-లోని మంచి సమరయుని ఉపమానం ముందు "నా పొరుగువాడు ఎవడు?" అన్న ప్రశ్న లేవనెత్తబడింది. అలాగే యేసు పాపులతో కూర్చున్నాడన్న పరిసయ్యుల మాటకు జవాబిస్తూ లూకా 15లోని ఉపమానాలు చెప్పబడ్డాయి (లూకా 15:2).

2. *ఉపమానం ముందు తరువాతనున్న పదాలు.* ఉపమానం ముందు చెప్పబడిన మాటలు దాని అర్థాన్ని కొంతవరకు యిస్తాయి. ధనవంతుడైన వెర్రివాని ఉపమానం ముందు, "మీరు ఏవిధమైన లోభమునకు చోటియ్యక జాగ్రత్తపడుడి; ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదు" అని ప్రభువు అన్నారు (లూకా 12:15; NRSV). అన్యాయపరుడైన న్యాయాధిపతి ఉపమానం ముందు లూకా ఈ మాటలను వివరించాడు: "వారు విసుకక నిత్యము ప్రార్థన చేయుచుండవలెననుటకు ఆయన వారితో ఈ ఉపమానముగా చెప్పెను" (లూకా 18:1). పరిసయ్యుడు, సుంకరి ఉపమానములో కూడ ఆయన యిలాగే చెప్పాడు: "తామే నీతిమంతులని తమ్ము నమ్ముకొని యితరులను తృణీకరించు కొందరితో ఆయన ఈ ఉపమానము చెప్పెను" (లూకా 18:9).

3. *ఉపమానం తరువాతనున్న మాటలు.* యేసు ఒక ఉపమానం చెప్పిన తరువాత

“దాని భావమిదే ...” అని చెప్పినప్పుడు అందులోనుండి ఆయన మనకేమి బోధిస్తున్నారో అది స్పష్టమవుతుంది. అన్యాయస్థుడైన గృహనిర్వాహకుని ఉపమానములో దాని పాఠాన్ని ఆయన స్పష్టంచేశారు, “అన్యాయపు సిరివలన మీకు స్నేహితులను సంపాదించుకొనుడి; ఎందుకనగా ఆ సిరి మిమ్మును వదిలి పోవునప్పుడు వారు నిత్యమైన నివాసములలో మిమ్మును చేర్చుకొందురని మీతో చెప్పుచున్నాను” (లూకా 16:9).

**ముగింపు**

ఉపమానములను ఎలా ఉపయోగించాలి? మొదటిగా, అవి సంఘం చేత వాడబడుటకు ఇయ్యబడ్డాయి. కొన్నిసార్లు కొన్ని ఉపమానాలు రాజ్యపు వెలుపలివారికి కూడా అన్వయించబడతాయి కానీ వారు క్రీస్తుని గురించి ఏం నమ్మాలి, ఎలా ఉండాలి అన్న విషయాలు బోధించబడాలి. రెండవదిగా, ప్రతిస్పందన కోసం, ఎదుటివారినుండి క్రియను ఆశించి యేసు ఉపమానాలను చెప్పారు.[18] మనం వాటిని చదివినా లేక బోధించినా, దాన్ని విన్నవారు దానికనుగుణంగా స్పందించకపోతే వాటి ఉద్దేశం నెరవేరదు.

---

సూచనలు

[1]ఈ అధ్యాయాలు యేసుని చివరికాలం, ఆయన ప్రత్యక్షతను గురించి చెప్తున్నాయి: మత్తయి 21–28 (8 అధ్యాయాలు), మార్కు 11–16 (6 అధ్యాయాలు), లూకా 19:28–24 (5½ అధ్యాయాలు), యోహాను 12–22 (11 అధ్యాయాలు). మొత్తం 90 అధ్యాయాల్లో 30½ అధ్యాయాలు (34%) యేసుని చివరి కాలం గురించి చెప్తున్నాయి. [2]ఉదాహరణకు, మత్తయి 8:28–34లో యేసు గదరేనీయుల దేశంలో ఇద్దరు దయ్యంపట్టిన వారిని స్వస్థపరిచారని చెప్పగా, మార్కు, లూకా ప్రకారం గెరాసీనీయుల దేశంలో ఆయన ఒకడినుండి మాత్రమే దయ్యాన్ని వెళ్ళగొట్టినట్లు చూస్తున్నాము. [3]బైబిలులోని విషయ భేదముల కోసం చూడండి George W. DeHoff, *Alleged Bible Contradictions Explained* (Murfreesboro, Tenn.: DeHoff Publications, 1950); J. W. McGarvey, *Evidences of Christianity,* Part III (Lexington, Ky.: N.p.; reprint, Nashville: Gospel Advocate Co., 1974), 30-65; Norman L. Geisler and Ronald M. Brooks, *When Skeptics Ask* (Grand Rapids, Mich.: Baker Books, 1990), 173-75; Gleason L. Archer, *Encyclopedia of Bible Difficulties* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1982). దయ్యం పట్టిన వాని గురించిన భేదం Archer, 324-25లో చర్చించబడింది.[4]విచారణలోనున్న ముగ్గురు సాక్షులు ఒకే కథను ఒకే పదాలతో పోల్చుకోకుండా చెప్తే, వారు ముందే పథకం ప్రకారం చెప్పినట్లు అర్థమవుతుంది. వారు వాడిన ఒక పదజాలం వారు కుమ్మక్కయినట్లు చెప్తుంది. అలాగే సారూప్య సువార్తలలో వారు చెప్పిన ఒకే కథను, ఒకే పదజాలాన్ని బట్టి వారు ఒకే మూల వస్తువును ఎంచుకున్నట్లు అర్థమవుతుంది. [5]ఈ జాబితాలో ఒక్కదాంట్లో చెప్పబడినవి ఆ సువార్త యొక్క శాతాన్ని మరియు యితర సువార్తలలోను చెప్పబడినవి దాని శాతాన్ని చెప్తున్నాయి. [6]Everett F. Harrison, *Introduction to the New Testament* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1971), 143; Brooke Foss Westcott, *An Introduction to the Study of the Gospels,* 6th ed. (Cambridge: Macmillian and Co., 1881), 195. [7]దీని చర్చ కోసం చూడండి Everett F. Harrison, *Introduction to the New Testament* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1971), 142-54. [8]పాత నిబంధన రచయితలు చరిత్ర గ్రంథాలను మూలముగా తీసుకున్నట్లే, లూకా కూడ ఆది క్రైస్తవ్య చరిత్రకోసం పరిశోధన చేసియుంటాడు (లూకా 1:1–4). ఆది క్రైస్తవ రచయితల ప్రకారం, పేతురు మార్కుకు మూల కథనందించినవాడు. దైవావేశిత నియమం ప్రకారం, తాము వ్రాస్తున్న కథను గురించి కొంత ఎరిగియున్నవారినే (దాదాపు ప్రత్యక్ష సాక్షులు) దేవుడు ఎన్నుకుని వారిచేత వారి పరిభాషలో వ్రాయించడం ద్వారా ఆయన కోరుకున్న కథనం తయారవుతుంది. ఒక గ్రంథాన్ని వ్రాసే రచయితలకు దాని గురించి ముందే తెలిసినప్పుడు, వారు దైవావేషితులై వ్రాయగలిగితే, ఆ దేవుడు ఆ కథను సేకరించుటకు పరిశోధన చేయునప్పుడు వారికి సాయం చేయగలడు గదా? [9]ప్రతి సందర్భంలోను సువార్త రచయిత యొక్క పేరు సువార్త శీర్షికలోనే యుంటుంది. సువార్తలు అనామకంగా ఉండినా, పారంపర్యాచారం ప్రకారం వాటిని మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్తలుగా విభజించారు. అలాగే సువార్తలోని ఏ

విషయం వివాదాస్పదం కాదన్న విషయాన్ని గుర్తించాలి. సువార్తల రచయిత, స్థలం, కాలం, ఉద్దేశములను గురించి పండితులలో ఏకాభిప్రాయం ఉంది. [10]“Pericope” అనేది ఒక సంఘటన లేదా కథనం. (Gordon D. Fee and Douglas Stuart, *How to Read the Bible for All Its Worth* [Grand Rapids, Mich.: Zondervan, 2003], 132.)

[11]సువార్తలను అధ్యయనం చేయునప్పుడు మనం “నిలువుగాను,” “సమాంతరంగాను” ఆలోచించాలని Fee and Stuart అంటున్నారు. “సమాంతరం” అంటే మిగతా సువార్తలలోని సమాంతర వాక్యభాగాలు. “నిలువుగా” అంటే, యేసు మరియు రచయితల యొక్క కాలపు చారిత్రక సందర్భం అని అర్థము (Fee and Stuart, 135-39). [12]సువార్తలు పాత నిబంధనకు చెందుతాయని, ఎందుకంటే, యేసు బోధనలు మోషే బోధనలు వంటివి కాబట్టి అవి మనకు వర్తించవు అని ఈ మధ్యకాలంలో తప్పుడు బోధ బయలుదేరింది. [13]ధనవంతుడైన యువకుని విషయంలో “ఆజ్ఞలను (పాత నిబంధన) గైకొనుము” అని యేసు చెప్పిన మాటలు మనకు వర్తించవు (మత్తయి 19:17, 18). [14]కొన్నిసార్లు క్రొత్త నిబంధనలో చెప్పబడిన “ఉపమానంలో” కథ మనకు కనబడదు. ఇక్కడ ఉపమానములో కథే వస్తువు. [15]కథ ఉపమానములలోని విషయాలకు యేసు వివరణనిస్తూ, వాటిలోని వాటిని ఆత్మీయ విషయాలతో పోల్చుతూ చెప్పిన దృష్టాంతములుగా మనకు కనబడతాయి. విత్తువాడు మరియు గోధుమలు, గురుగులు (మత్తయ 13 మరియు ఉపమానములు) ఉపమానములు చూడండి (మత్తయి 13). మరియు యేసు చెప్పిన వివరణ తప్ప మరేలాటి వివరణ మనం ఇవ్వకూడదు. [16]Fee and Stuart, 150. [17]ఈరోజు, అనేకమంది వాఖ్యానకర్తలు ఉపమానంలోని విషయాలను ఆత్మీయ విషయాలతో పోల్చుతూ వాటిని దృష్టాంతములుగా మారుస్తున్నారు. ఇటువంటి పద్ధతి ప్రశ్నార్థకమైనది. యేసు యిచ్చిన వివరణ మరియు కథలోని ముఖ్య నీతి తప్ప మరి ఇంకేది పోల్చదగ్గది కాదు. [18]“... వినువాడు స్పందించేందుకు కథలో ఉపమానములు ఇయ్యబడ్డాయి” Fee and Stuart యిలా పేర్కొన్నారు (Fee and Stuart, 152).